ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 17.08.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఈనెల 21వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బెండాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

2. కాళేశ్వరం ప్రాజెక్టు పంపులను ఆన్ చేసి రిజర్వాయర్లను నింపాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

3. గోదావరి, కృష్ణ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 33.3 అడుగులు గాఉంది. కృష్ణా వరద ఉధృతి కారణంగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు 20 క్రస్ట్ గేట్ల ద్వారా అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు.

4. పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని రేపు రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తారు. హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొంటారు.

**ముఖ్యమంత్రి పర్యటన**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఈనెల 21వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , చంద్రుగొండ మండలం, బెండాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను

అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఎస్పీ రోహిత్ రాజ్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

–పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**HARISH RAO**

భారీ వర్షాల కారణంగా వరదనీరు వస్తున్నందున , కాళేశ్వరం ప్రాజెక్టు పంపులను ఆన్ చేసి రిజర్వాయర్లను నింపాలని మాజీ మంత్రి ,భి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వస్తోందని , ఈ ప్రాజెక్టు గేట్లు ఎత్తి 62 వేల క్యూసెక్కుల వరదను వృథాగా సముద్రంలోకి వదులుతున్నారని విమర్శించారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. గోదావరి పరివాహకంలో చాలా జలాశయాలు, చెరువులు ఖాళీగా ఉన్నాయని ఆయన అన్నారు.

Desk

**కృష్ణా,గోదావరికి వరద.....**

గోదావరి, కృష్ణ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 33.3 అడుగులు గాఉంది. కృష్ణా వరద ఉధృతి కారణంగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు 20 క్రెస్ట్ గేట్ల ద్వారా అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. గోదావరి నది నీటిమట్టం , భద్రాచలం వద్ద 33.3 అడుగుల మేర ఉంది.. మరోవైపు కిన్నెరసాని జలాశయానికి కూడా వరద ఉధృతి కొనసాగుతోంది. కిన్నెరసాని పూర్తిస్థాయి నీటిమట్టం 407 అడుగులు కాగా ప్రస్తుతం 404.3 అడుగులకు చేరింది. ఇన్ ఫ్లో 3 వేల క్యూసెక్కులుగా ఉంది. తాలిపేరు ప్రాజెక్టుకు సైతం వరద పోటెత్తడంతో అధికారులు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. వాతావరణ శాఖ భారీ వర్ష సూచన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సహాయం కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశారు.

**పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం**

**కృష్ణా ప్రాజెక్టులకు వరద....**

కృష్ణా నదికి భారీగా వరదనీరు వస్తుండటంతో కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు అన్నీ నిండుకుండలా మారాయి. నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 587.40 అడుగులుగా ఉంది.. ఎగువనుంచి లక్ష 80వేల క్యూసెక్కుల వరదనీరు వస్తుండగా.. ప్రాజెక్టు కు చెందిన 20 క్రెస్ట్ గేట్లు 5 అడుగుల మేర ఎత్తి లక్షా , 56 వేల క్యూసెక్కులు , కుడి, ఎడమ కాలువల కు సాగు నీరు ఇవ్వడం ద్వారా మరో 45 వేల క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నారు.

-పిటిసి, నల్లగొండ

**ఎల్లంపల్లి 10 గేట్ల ద్వారా నీటి విడుదల..**

భారీ వర్షాలకు ఎగువ నుంచి నీరు వస్తుండడంతో , మంచిర్యాల జిల్లా లోని శ్రీపాద ఎల్లంపల్లి జలా శయం జలకళను సంతరించుకుంది. ప్రాజెక్టు కు చెందిన 10 గేట్లను ఎత్తి గోదావరిలోకి నీటిని వదులుతున్నట్లు రామగుండం సబ్ డివిజన్ డిఈ కీర్తి ఆకాశవాణి కి తెలిపారు. వరద పరిస్థితిపై ఆకాశవాణితో మాట్లాడుతూ ఆమె......

(బైట్.... ఎల్లంపల్లి పల్లి ప్రాజెక్టు రామగుండం సబ్ డివిజన్ డిఈ కీర్తి)

పీటీసీ, మంచిర్యాల

**శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్..**

రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు సామర్థ్యం 80.5 TMC లు కాగా, ప్రస్తుత నీటి మట్టం 62.673 TMC లకు చేరుకుంది. ఇన్ ఫ్లో 1,51,806 క్యూసెక్కులుగా ఉంది.

పిటిసి, మంచిర్యాల

**సర్వాయి పాపన్న**

పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని రేపు రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తారు. 32 జిల్లాల్లో అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చే సింది. హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే ప్రధాన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారు.
– డెస్క్

**మంత్రి జూపల్లి...**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై ఆదిలాబాద్, నిర్మల్ కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు.
–పిటిసి, నిర్మల్

**బ్రేక్**

**ఆసిఫాబాద్, వర్షాలు**

వర్షాల కారణంగా రవాణా వ్యవస్థకు ఇబ్బందులు కలగకుండా వెంటనే మరమ్మత్తు చర్యలు చేపట్టాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధికారులను ఆదేశించారు. జిల్లాలో కురిసిన భారీ వర్షానికి ఆసిఫాబాద్ మండలం రాజుర గ్రామానికి వెళ్లే రహదారి పైన ఉన్న లో లెవెల్ వంతెనను , వంతెనకు ఇరువైపులా కోతకు గురైన రహదారిని , తుంపల్లి వాగును అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

-పిటిసి, ఆసిఫాబాద్

**నిర్మల్ – వర్షాలు**

నిర్మల్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ , ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్ ఈరోజు పట్టణంలోని జి ఎన్ ఆర్ కాలనీలో పర్యటించారు. కాలనీలో వరద నీరు ప్రవహించడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా భారీ వర్షాలతో కాలనీలో చేరిన వరద నీరు, తలెత్తిన ఇబ్బందులను కాలనీవాసులు అధికారులకు వివరించారు.
–పిటిసి, నిర్మల్

**కరీంనగర్ వర్షాలు**

కరీంనగర్ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందునముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్ లో వివిధ ప్రాంతాలలో పర్యటించిన కలెక్టర్ ఇప్పటికే ముందస్తు చర్యలలో భాగంగా ప్రజలను అప్రమత్తం చేశారు.. కరీంనగర్ జిల్లాలో మొత్తం 16 మండలాలు ఉండగా 5 మండలాల్లో ఇప్పటికే అత్యధిక వర్షపాతం నమోదు కాగా 9 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు అయింది.

--పిటిసి, కరీంనగర్

**రాజన్నసిరిసిల్ల – వర్షం:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఈ తెల్లవారుజాము వరకు ఓ మోస్తరు వర్షం కురిసింది. జిల్లాలో అత్య ధికంగా వేములవాడలో 33.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.
-పిటిసి, రాజన్నసిరిసిల్ల

**వరంగల్ జిల్లా కలెక్టర్**

వరంగల్ జిల్లాలో ఈరోజు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు.. సంబంధిత శాఖల అధికారులతో కలసి పలు చెరువులను కాజ్ వేలను కలెక్టర్ పరిశీలించారు.

-పిటిసి, వరంగల్

**నిర్మల్ – తీజ్ పండగ:**

లంబాడాలు ప్రతి సంవత్సరం , సంప్రదాయబద్ధంగా, జరుపుకునే తీజ్ పండుగ నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైంది. తీజ్ పండుగ లంబాడాల సాంస్కృతిక సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. తరతరాల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలను ప్రకృతితో వారికి ఉన్న అనుబంధాన్ని , సామాజిక ఐక్యతను ఇది చాటి చెబుతుంది. తీజ్ పండగ పై నిర్మల్ జిల్లా లంబాడ హక్కుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సుదర్శన్ ఈ పండగ గొప్పదనాన్ని తెలియజేస్తూ.......

**--------------------- (సుదర్శన్ SOUND BYTE) -----------**

**ఆసిఫాబాద్ లో తీజ్....**

తీజ్ ఉత్సవాలను ఆసిఫాబాద్ జిల్లాలోని బంజారాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కెరమేరి మండలం బోరిలాల్ గూడలో , రెబ్బెన మండలం గోలేటిలో మహిళలు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లోని మహిళలు గోధుమ మొలకలు తీసుకొని భక్తిశ్రద్ధలతో ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తండాలలో పెద్ద ఎత్తున మహిళలు పండగ వేడుకల్లో పాల్గొంటున్నారు.

పిటిసి, నిర్మల్, పిటిసి,ఆసిఫాబాద్

**ప్రజావాణి రద్దు:**

రేపు సోమవారం నాడు నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని వర్షాల కారణంగా రద్దు చేస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా ప్రజలు వినతులు ఇవ్వడానికి రేపు కలెక్టరేట్ కు రావద్దని కోరారు. వర్షాల కారణంగా అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

—పిటిసి, రాజన్న సిరిసిల్ల

**డికె అరుణ..అభివృద్ధి కార్యక్రమాలు:**

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ కోరారు. మహబూబ్ నగర్ జిల్లా వివిధ గ్రామాల్లో ఎంపీ నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు.. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు.
పిటిసి, Mahabunagar

**సఖి కేంద్రం ద్వారా సహాయం...**

సమాజ, కుటుంబ బాధిత మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్వయంగా సఖి కేంద్రంలో బాధితులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారంపై అధికారులకు సూచనలు చేశారు. మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.
పిటిసి, నల్లగొండ

**యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ**

వరుస సెలవుల కారణంగా , యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. ధర్మదర్శనానికి సుమారు రెండు గంటలు , ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఒక గంట సమయం పడుతోంది. శ్రావణమాసం కావడంతో పాటు ఆలయంలో జరుగుతున్న వివిధ ఆర్జిత పూజల్లో పాల్గొని భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు.
పిటిసి,నల్లగొండ

**వాలీబాల్ పోటీలు**

రంగారెడ్డి జిల్లా , సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 18 , 19 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు జనగామ జిల్లాలోని పాలకుర్తి మండలానికి చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు.

–పిటిసి, జనగామ